AIDS InfoNet www.aidsinfonet.org SAATHII

# తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ
# (ACUTE HIV INFECTION)

**Fact Sheet Number 103**

## తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ అనగా నేమి ?

హెచ్.ఐ.వి. సంక్రమణ జరిగిన కొన్ని రోజులలోనే (లేదా వారాలలోనే) రక్తంలో అధిక సంఖ్యలో హెచ్.ఐ.వి. వృద్ధి చెందుతుంది. కొందరి వ్యక్తులలో ఫ్లూలాంటి బుగ్మత కలుగుతుంది. హెచ్.ఐ.వి. వ్యాధిలోని ఈ ప్రారంభ దశనే తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ లేదా ప్రాథమిక హెచ్.ఐ.వి. సంక్రమణ అంటారు.

హెచ్.ఐ.వి. సోకిన వారినందు 50% మందిలో ఈ లక్షణాలు గుర్తించలేము. సాధారణంగా 2 నుండి 4 వారాలలో వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. సర్వసాధారణంగా జ్వరం, అలసట మరియు చర్మం కందిపోవుట లాంటి లక్షణాలు కన్పిస్తాయి. మరియు తలనొప్పి, లింఫ్ గ్రంధుల వాపు, గొంతు బొంగురు పోవుట, కండరాల నొప్పి, వికారం, వాంతులు మరియు రాత్రి పూట చెమటలు పట్టుట లాంటి ఇతర లక్షణాలు ఉండవచ్చు.

తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ లక్షణాలు గుర్తించలేక పోవచ్చును. అనేక ఇతర బుగ్మతలలో పై లక్షణాలు కన్పిస్తుంటాయి. మీలో ఇటువంటి లక్షణాలు కన్పిస్తే మరియు ఈ మధ్యనే హెచ్.ఐ.వి.సోకే అవకాశానికి మీరు గురి అయినట్లేతే హెచ్.ఐ.వి. పరీక్ష చేయింటుకొనుటకు మీ ఆరోగ్య కార్యకర్తను సంప్రదించండి. లేదా మీ సమీపంలో ఉన్న స్వచ్ఛంద కౌన్సిలింగ్ మరియు పరీక్ష కేంద్రమునకు (వి.సి.టి.సి) వెళ్ళండి

## తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ పరీక్ష –

ఈ మధ్యనే హెచ్.ఐ.వి.సోకిన వ్యక్తిలో సాధారణ హెచ్.ఐ.వి. రక్త పరీక్షా (హెచ్.ఐ.వి.ప్రతిదేహాల గుర్తింపు) ఫలితం నెగెటివ్‌గా వస్తుంది. వ్యాధి నిరోధక వ్యవస్థ ఉత్పత్తి చేసిన ప్రతిదేహాలు పరీక్షలో గుర్తించబడే స్థాయికి ఉత్పత్తి అగుటకు రెండు లేదా ఎక్కువ నెలలు సమయం పట్టుతుంది. లేకపోతే పరీక్షలో గుర్తించ లేనంత తక్కువ ప్రమాణంలో ప్రతి దేహాలు ఉత్పత్తి అవుతాయి. (మరింత సమచారాం కొరకు వాస్తవ సమాచార పత్రం 102 ను చూడండి)

వైరల్ లోడ్ పరీక్షలో వైరస్ యొక్క సంఖ్యనే గణించవచ్చు (వాస్తవ సమాచార పత్రం 125 చదవండి) వ్యాధి నిరోధక వ్యవస్థ ప్రదిదేహాలను ఉత్పత్తి చేయక ముందే హెచ్.ఐ.వి. అతివేగంగా వృద్ధి చెందుతుంది. కావున తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశలో అధిక వైరల్ లోడ్ ప్రదర్శించబడుతుంది.

హెచ్.ఐ.వి. ప్రతి దేహాల పరీక్షలో నెగెటివ్ ఫలితం మరియు అధిక వైరల్‌లోడ్ వలన ఈ మధ్యనే హెచ్.ఐ.వి. సోకినట్లు తెలుస్తుంది. గత రెండు నెలల కాలంలోనే హెచ్.ఐ.వి. సోకియుండుటకు అధిక అవకాశమున్నది. పాజిటివ్ ఫలితం వచ్చినట్లైతే పరీక్ష చేయక ముందు కొన్ని నెలల క్రితమే హెచ్.ఐ.వి. సంక్రమణ జరిగి యుండవచ్చును. ప్రత్యేకమైన "డిట్యూన్డ్" హెచ్.ఐ.వి. ప్రతి దేహాల పరీక్ష తక్కువ సెన్సిటివిటీ గలది. దీని ద్వారా నాలుగు నెలల నుండి ఆరు నెలల క్రితం హెచ్.ఐ.వి. సంక్రమించిన విషయం తెలుస్తుంది. తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశలోనే

హెచ్.ఐ.వి. సంక్రమించిన వారిని ఈ పరీక్ష ద్వారా గుర్తించవచ్చును. కాని భారతదేశంలో ఈ పరీక్ష ఎక్కువ అందుబాటులో లేదు.

**వ్యాధి నిరోధక వ్యవస్థకు కలిగే నష్టము –**

హెచ్.ఐ.వి. మొదటి దశలో వ్యాధి నిరోధక వ్యవస్థకు అధిక నష్టము జరగదని కొందరు భావిస్తారు. మరియు వ్యాధి నిరోధక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని యాంటి రిట్రోవైరల్ థెరఫీ తీసుకుంటే నయమవుతుందని నమ్ముతారు. కాని ఇది వాస్తవం కాదు.

తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశలో వ్యాధులను నివారించే మెమోరి సిడి–4 కణాలలో 60% వరకు హెచ్.ఐ.వి. సంక్రమణకు గురి అవుతాయి. హెచ్.ఐ.వి. సోకిన 14 రోజులలోనే మెమొరి సిడి –4 కణాలలో సగం వరకు నశిస్థాయి. అంతేకాక కోల్పోయిన సిడి –4 కణాల స్థానంలో కొత్తకణాలను ఉత్పత్తి చేసే థైమస్ గ్రంధి సామర్థ్యంను కూడా హెచ్.ఐ.వి. తగ్గిస్తుంది. చిన్న ప్రేగులో ఉన్న త్వచానికి కూడా అతి త్వరలో నష్టము జరుగుతుంది. ఈ మార్పులన్నియు వ్యక్తిలో పాజిటివ్ ఫలితం రాకముందే జరుగుతాయి. అయినప్పటికి హెచ్.ఐ.వి. సోకిన వ్యక్తి యొక్క వ్యాధి నిరోధక వ్యవస్థ అనగా తన కిల్లర్ టి – కణాల (సిడి–8 కణాలు) మరియు బి–కణాలు ప్రతిదేహాలను ఉత్పత్తి చేసి హెచ్.ఐ.వి.కి. వ్యతిరేకంగా పోరాడుతుంది. హెచ్.ఐ.వి. సోకిన వ్యక్తి యొక్క సిడి –4 కణాలు మరియు టి – కణాల సంఖ్య ప్రారంభ కణాల సంఖ్యలో 80–90% వరకు ఉత్పత్తి చేయబడుతాయి. కావు తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశనందు వ్యక్తిలోని లింఫ్ గ్రంధులలో చేరిన వైరస్ తొలగించబడుతుంది.

**ఇతరులకు హెచ్.ఐ.వి. సోకే ప్రమాదం**

తదుపరి దశలో ఉన్నవారిలో కన్న తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశలో ఉన్న వ్యక్తుల రక్తంలో అధిక సంఖ్యలో హెచ్.ఐ.వి. సోకిన కణాలు ఉంటాయి.

చాలా కాలము క్రింద హెచ్.ఐ.వి. సంక్రమించిన వ్యక్తుల రక్తం సోకుట కన్న తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశలో వ్యక్తుల రక్తం సోకుట వలన హెచ్.ఐ.వి. సంక్రమించే అవకాశము ఎక్కువ. ఈ అవకాశం దాదాపు 20 రెట్లు ఉంటుందని ఒక శాస్త్రీయ అధ్యయనంలో అంచనావేయబడింది.

**తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణకు చికిత్స**

మొదటిగా హెచ్.ఐ.వి. సోకిన కణాలను గుర్తించి వాటిని చంపేందుకు అవసరమైన తెల్లరక్తకణాలను వ్యాధి నిరోధక వ్యవస్థ ఉత్పత్తి చేస్తుంది. దీనిని హెచ్.ఐ.వి. నిర్ణీత ప్రతిస్పందన (హెచ్.ఐ.వి.స్పెసిఫిక్ రెస్పాన్స్) అంటారు. కొంత కాలము తర్వాత చాలా మంది వ్యక్తులలో యాంటి రిట్రోవైరల్ మందులు వాడనట్లయితే ఈప్రతి స్పందన ఆగిపోతుంది. మరియు హెచ్.ఐ.వి. దశ నుండి ఎయిడ్స్ దశకు పరిణితి చెందుతుంది. వ్యాధినిరోధక వ్యవస్థకు చాలా నష్టము కలిగే వరకు యాంటీ రిట్రోవైరల్ మందులు వాడకుండా వేచియుండాలని మార్గదర్శక సూత్రాలు తెలుపుతున్నవి. అయినప్పటికి తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశలో యాంటీ రిట్రోవైరల్ మందులు వాడుట వలన హెచ్.ఐ.వి. నిర్ణీత నిరోధక ప్రతి చర్య రక్షింపబడుతుంది. తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశలో యాంటీ రిట్రోవైరల్ మందులు వాడి ఆ తర్వాత వాటిని మానివేసిన వ్యక్తులపై పరిశోధకులు శాస్త్రీయ అధ్యయనం నిర్వహించారు. ఈ చికిత్సా విధానం వలన యాంటి రిట్రోవైరల్ మందులు వాడే దశను చేరుటకు ఎక్కువ సమయం

పడుతుందని అధ్యయనాల వలన తెలిసింది. పరిశోధకులు మరిన్ని అధ్యయనాలు నిర్వహిస్తున్నారు.

**తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశలో చికిత్స అనుకూల మరియు ప్రతికూల అంశాలు –**

యాంటి రిట్రోవైరల్ థెరఫీ ప్రారంభించుట ఒక ముఖ్యమైన నిర్ణయం. కావున దీనిని ప్రారంభించాలనుకున్న వారు లాభనష్టాలను జాగ్రత్తగా బేరీజు వేసుకోవాలి.

యాంటి రిట్రోవైరల్ థెరఫీ మీ రోజు వారి జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. మందులను క్రమంగా వాడుటను మరిచి పోయినట్లయితే వైరస్ ప్రతిఘటన శక్తి పెరిగి మందులు పనిచేయకుండా పోతాయి. మరియు భవిష్యత్తు చికిత్సావకాశాలు కూడా తగ్గిపోతాయి. యాంటి రిట్రోవైరల్ మందులు క్రమం తప్పకుండా వాడుట యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొనుటకు వాస్తవ సమాచార పత్రం 405 చదవండి.

యాంటి రిట్రోవైరల్ మందులు చాలా శక్తివంతమైనవి. చాలా దుష్ఫలితాలు ఉండుట వలన చాలా కాలము వాటిని వాడుట కష్టము మరియు ఈ మందులు చాలా ఖరీదైనవి కావున అధిక ఖర్చుతో కూడికొని ఉంటుంది.

ముందుగానే మందులు వాడినట్లైతే హెచ్.ఐ.వి. వలన వ్యాధి నిరోధక వ్యవస్థకు జరిగే నష్టము తగ్గుతుంది. వ్యాధి నిరోధక వ్యవస్థకు జరిగే నష్టాన్ని సిడి 4 కణాల సంఖ్య తగ్గుదల మరియు వైరల్ లోడ్ పెరుగుదలతో అంచనా వేయవచ్చును.

వ్యాధి తీవ్రత పెరిగే కొలది ఈమార్పులు సహచరితంగా సంభవిస్తుంటాయి. 40 సంవత్సరాల పైబడిన వారిలో వ్యాధి నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉంటుంది. అందుచేత యాంటి రిట్రోవైరల్ మందుల ప్రభావం యువకులపై ఉన్నంత ఎక్కువగా వీరిపై ఉండదు.

ఏదేమైనప్పటికి హెచ్.ఐ.వి. సోకిన వారంతా వెంటనే వ్యాధుల బారిన పడతారని భావించకూడదు. సిడి 4 కణాల సంఖ్య 350 కన్నా ఎక్కువ ఉండి. వైరల్ లోడ్ 20,000 కన్నా తక్కువ ఉన్న వారిలో యాంటి రిట్రోవైరల్ థెరఫీ వాడుకున్నప్పటికి 6–9 సంవత్సరాలు ఆరోగ్యంగా ఉండే అవకాశం 50% మందిలో ఉంటుంది. (సిడి 4 కణాల పరీక్షపై అధిక సమాచారం పత్రం 124, మరియు వైరల్ లోడ్ పరీక్షపై సమాచారం కొరకు వాస్తవ సమాచార పత్రం 125 ను చూడండి.) ప్రాథమిక దశలో మందులు వాడి హెచ్.ఐ.వి. నియంత్రణ జరిగిన తర్వాత వాటిని మానివేయవచ్చునని పరిశోధకులు మొదట్లో భావించారు. కాని ఇది వాస్తవం కాదనే విషయం తదనంతర పరిశోధనల వలన తెలుస్తుంది.

**ముగింపు సమాచారం**

తీవ్ర హెచ్.ఐ.వి. సంక్రమణ దశలో ఉన్న ప్రజలను గుర్తించుట సులభమైన విషయం కాదు. కొందరిలో ఎటువంటి లక్షణాలు కన్పించవు. కొందరిలో లక్షణాలు ఉన్నప్పటికి ఫ్లూలాంటి అనేక ఇతర వ్యాధులలో కూడా ఇటువంటి లక్షణాలు గమనించబడతాయి.

కావున మీరు తీవ్ర హెచ్.ఐ.వి. దశలో ఉన్నట్లు భావిస్తే మీ ఆరోగ్య కార్యకర్తకు తెలిపి పరీక్ష చేయించుకోండి. ఈ దశలో యాంటి రిట్రోవైరల్ థెరఫీ వాడుట వలన కలిగే లాభనష్టాల గూర్చి ఆరోగ్య కార్యకర్తతో చర్చించండి.

యాంటి రిట్రోవైరల్ మందులు వాడాలనుకొనుట ఒక ప్రధానమైన మరియు నిబద్ధత నిర్ణయం. అనుకూల మరియు ప్రతికూల అంశాలను మీ ఆరోగ్య కార్యకర్తతో కూలంకషంగా చర్చించిన తర్వాతనే సరియైన నిర్ణయం తీసుకొండి.

సమీక్షించిన తేది – సెప్టెంబర్ 28, 2007